విశాలాంధ్ర

మంగళవారం 15, నవంబర్ 2022

ఆర్థికాభివృద్ధిలో 'ఇండియన్ బ్యాంక్' సహకారం

విశాలాంధ్ర-గుంటూరు: 115 సంవత్సరాల క్రితం చెన్నై నగరంలో స్థాపించబడ్డ ఇండియన్ బ్యాంక్ నేడు దేశవ్యాప్తంగా 5755 బ్రాంచీలు, 5 వేలకు పైగా ఏటీఎంలు, రూ.10 లక్షల కోట్లకు పైగా టర్నోవర్‌తో మొదటి మూడు అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా ఉంటూ దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తున్నదని ఆ బ్యాంక్ అమరావతి జోన్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ కేఎస్ సుధాకర్ రావు అన్నారు. గుంటూరులో ఇండియన్ బ్యాంక్ 13వ శాఖతో పాటు ఏటీఎంను స్థానిక ఏటి అగ్రహారం ఇస్కాన్ కృష్ణ మందిరం దగ్గర సోమవారం ప్రారంభించారు. వ్యవసాయ రుణాలతో పాటు గృహ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు, మహిళల స్వయం ఉపాధి పథకాలకు, విద్యారంగానికి ఇతోధికంగా ఇండియన్ బ్యాంకు చేయూతనందిస్తున్నదని తెలియజేశారు. బ్యాంకు జోనల్ మేనేజర్ సీడీ రామారావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ చుండూరు జగన్‌మోహన్ రావు, బ్రాంచ్ మేనేజర్ ఎం.లక్ష్మణ్, నగరంలోని ఇండియన్ బ్యాంక్ శాఖల చీఫ్ మేనేజర్లు, మేనేజర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రం శావల్యాపురంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సైడు కాల్వలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం భూమి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గతంలో ఎన్నడు లేని విధంగా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల్లోని అభివృద్ధి కార్యక్రమాలకు విరివిగా నిధులు అందజేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ రావూరి వెంకాయమ్మ, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కన్వీనర్ బీమని అంకారావు, ఉప సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, ఎంపీటీసీ దేవనబోయిన పోతురాజు, కో-అప్షన్ మెంబర్ దూదేకుల హుస్సేన్, చిట్టేటి రవి, జవంగుల బాబు, కొణతం ఎరుకలరెడ్డి, పొట్టిపాటి శ్రీనివాసరావు, కేవీఆర్ మోహన్ చంద్, దూదేకుల పెద మదార్, ముట్లూరి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని గుంటుపాలెం సచివాలయం పరిధిలోని వైకల్లు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాల అమలను లబ్ధిదారులకు వివరించి, లబ్ధిపై జగన్‌మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కన్వీనర్ బీమని అంకారావు, కాపూరి చిన్న నారాయణ, కొర్రపాటి అంజయ్య, కాపూరి రాధాకృష్ణ, దారా మోసే, దారా లింగారావు, సర్పంచ్‌లు రంతు శ్రీనివాసరావు, పూరేటి నాగేశ్వరరావు, తిరువీధి రమణారావు, బోడాల వీరాంజి, మొనపాటి శ్రీనివాసరావు, ఎంపీడీవో పేరుమీన శీతారామయ్య, తాహశీల్దార్ షేక్ జాన్ సైదులు, పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-దుర్గి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో రూ.61 లక్షల వ్యయంతో నూతనంగా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలు పూర్తి చేశారు. కార్యాలయాలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఎంపీపీ యేచూరి సునీతాసాయిశంకర్, సర్పంచ్ తోటకూర వెంకటనరసమ్మనాగేశ్వరావు, ఉప సర్పంచ్ గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, ఉన్నం పెద్దబాయి, కేశంశెట్టి అంజయ్య, జాష్టి రామూర్తి, కొల్లి హనుమయ్య, రామిశెట్టి బాబురావు, పేర్ల వెంకటేశ్వర్లు, పులిమెల ప్రసాద్, మమ్ము శివరామకృష్ణ, ఎంపీడీవో జీఎల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు: ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు రమా ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా రమా ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన 50 మంది పేద విద్యార్థులకు స్థానిక అరండల్‌పేటలోని ఒక హోటల్‌లో సోమవారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా రమా ఛారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. గుంటూరు పశ్చిమ టీడీపీ ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర(నాని) మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత స్థానానికి ఎదిగి వారు కూడా సమాజ సేవకు తోడ్పడాలని కోరారు. నసీర్ అహ్మద్, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, ముత్తినేని రాజేష్ గని, ఎర్ర గోపి నాగేశ్వరరావు, మన్నవ వంశీ, చౌదరి శ్రీను, అడకా శ్రీను, బొక్కిసం శివరాం, మహంకాళి నరసింహారావు, మేళ్లం సైదయ్య, బొబ్బిలి రామారావు, కొత్తూరు వెంకట్, సయ్యద్ ఫిరోజ్, హమ్మద్ సీఫ్, కొండేపు శేఖర్, బండ్లమూడి మధు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన నర్సింగపాడు శివాలయం

విశాలాంధ్ర-నకరికల్లు: మండలంలోని నర్సింగపాడులో వేంచేసియున్న, ప్రసిద్ధిగాంచిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం మూడో సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రాత: కాలం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్‌శర్మ పర్యవేక్షించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నిజాంపట్నం: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సర్పంచ్ కేశన నాగ ముత్యాలమ్మ సోమయ్య కోరారు. సోమవారం మండలంలోని బొర్రావారిపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు. పంచాయతీలోని వివిధ రకాల అనారోగ్య సమస్యలున్న వారికి డాక్టర్ పి.ఉషారాణి వైద్యసేవలు అందించారు. ఆస్పత్రి దాకా వెళ్లలేని రోగులకు సైతం ఇంటికి వచ్చి వైద్యం అందించడం ఫ్యామిలీ ఫిజీషియన్ గొప్పతనమని సర్పంచ్ అన్నారు. మాధవి, ఏఎన్ఎం రేష్మ, ఎమ్ఎల్ హెచ్ ఓ దివ్య, పంచాయతీ సెక్రెటరీ వీరాస్వామి, అంగన్వాడి వర్కర్లు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పోరాటమే కాదు... అండగానూ ఉంటాం

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు: స్థానిక చౌడవరంలోని చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో సీపీఐ, ఎన్టీఆర్ ట్రస్ట్, జాగృతి చారిటబుల్ ట్రస్ట్‌ల సహకారంతో నాగరాణి ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీపీఐ ప్రజా సమస్యలపై పోరాటమే కాకుండా అవసరమైన అనేక సందర్భాలలో ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. సీఆర్ నగర్‌లో ఇప్పటికే అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని, అలాగే శంకర్ కంటి ఆసుపత్రి ద్వారా కంటి శుక్లం ఆపరేషన్లు ఈ ప్రాంతంలో పాటు గుంటూరులో సుమారు 2000కు పైగా చేయించడం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా రాబోయే కాలంలో వివిధ ప్రాంతాలలో సీపీఐ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు దేవానాయక్, విజయ్‌కుమార్, బోసు, బాబు, నాగలక్ష్మీ, ముత్తజ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు హేతుబద్ధంగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు: స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను సత్వరమే హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో జరిగిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, జిల్లా రెవిన్యూ అధికారి చంద్ర శేఖర రావు, డిప్యూటీ కలెక్టర్లు లలిత, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 153 మంది అర్జీదారులు స్పందనలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సమస్యల ఫిర్యాదులను స్వీకరించిన అధికారులు, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిపూర్ణంగా పరిష్కరించిన తరువాత వాటిని రీ ఓపెన్ అవ్వకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్య పరిష్కరించిన పిదప ఫిర్యాదుదారుని నుండి తప్పక సంతకం పొంది ఫోటోను అప్లోడ్ చేయాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ ఏ లోకి ఎట్టి పరిస్థితుల్లో వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పరిష్కరించిన అర్జీలు నాణ్యతగా ఉండాలన్నారు. అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అందించి ఫోటో తీసి వాటిని తప్పక అప్లోడ్ చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో స్పందించక కంటెప్ట్ వరకు వెళితే సంబంధిత అధికారిపై తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శ్రీనివాస రెడ్డి, డీఆర్డీఏ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిపిఓ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు 39 ఫిర్యాదులు

విశాలాంధ్ర-గుంటూరు: స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, స్పందన అర్జీలు రీ ఓపెన్ అయితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని విభాగాదిపతులకు నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 39 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించవద్దని, నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులు, అర్జీలు పరిష్కరించాల్సిన భాద్యత విభాగాధిపతిదేనని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శివ నారయణ శర్మ, అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్ డాక్టర్ విజయ లక్ష్మి, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఏ.సి.పి.లు, ఆర్.ఓ.లు, ఈ.ఈ లు, యస్.యస్‌లు పాల్గొన్నారు.

పనితీరు మెరుగవ్వకుంటే ఇంటికే..

నగరంలోని వార్డు సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి హెచ్చరించారు. సోమవారం కమిషనర్ కేవీపీ కాలనీలోని 74 వార్డ్ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం, ప్రభుత్వ పథకాల అర్హుల, అనర్హుల, ప్రభుత్వ పథకాల పోస్టర్స్ సచివాలయాల్లో క్రమ పద్ధతిలో లేకపోవడం, లబ్దిదార్లుల సంఖ్యపై అవగాహన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, 74 సచివాలయం అడ్మిన్, వెల్ఫేర్ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని, రైస్ కార్డ్స్ లిస్ట్ అప్ డేట్ చేయకపోడంపై వీఆర్వోకి పర్యవేక్షణ లోపంపై నోడల్ అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి కార్యాలయ సమయంలో విధుల్లో ఉండాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. పర్యటనలో సెక్టోరల్ అధికారి కొండారెడ్డి, స్థానిక సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక శాఖా గ్రంథాలయములో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు ఇన్చార్జీ గ్రంథాలయ అధికారిణి మాచర్ల మెర్సి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు." ముఖ్య అతిధులుగా దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యనుమల ఏడుకొండలు, సాయితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్ పాల్గొన్ని మాట్లాడారు. భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నిరాడంబరంగా, నిస్వార్థమైనటువంటి జీవితాన్ని కొనసాగించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో మనమందరం ప్రయణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. గ్రామీణ గ్రంథాలయాల్లో అనేక రకాల పుస్తకాలు ఉంటాయని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు వచ్చి మంచి మంచి పుస్తకాలు చదివి మంచి విలువలతో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. పాఠకులతో పాటు, విద్యార్థులను గ్రంథాలయాలకు అలవాటు చేసేందుకు గ్రంథాలయ సంస్థ ప్రతి సంవత్సరం వారం రోజుల పాటు వారోత్సవాలను నిర్వహిస్తునట్లు ఆమె అన్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో సాయితేజ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ

విశాలాంధ్ర-నూజెండ్ల: దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులు, క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనపరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగందర్ అన్నారు. మండలంలోని పాతనాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ దూలం మునిరెడ్డి పాల్గొని భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు విద్యార్థులు అందజేశారు. పీఈటీ రేణుక, ఉపాధ్యాయులు రవికుమార్, రామ కృష్ణ, చెంచారావు తదితరులు పాల్గొన్నారు.

మిలిటెంట్ పోరాటాలే శరణ్యం

విశాలాంధ్ర-తెనాలి: కౌలు రైతులు తమ సమస్యలు పరిష్కారం కొరకు సంఘటితమై మిలిటెంట్ పోరాటాలకు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన జిల్లా సంఘం మూడవ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నా ఆచరణలో ఎక్కడ వారికి అందడం లేదని, చివరకు పంట నమోదు కూడా భూ యజమాని అంగీకారం ఉంటేనే కౌలు రైతులకు చేస్తున్నారని విమర్శించారు.

సినిమా పండుగ వచ్చిందోచ్

విశాలాంధ్ర-తెనాలి: ఆంధ్రాప్యారిస్‌గా పేరుగాంచిన తెనాలిలో 15వ అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం నుండి బాలలు సందడి సందడిగా కేరింతలు కొడుతూ బారులు తీరారు. చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ ఏపీ తెనాలి మునిసిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిత్రత్సోవాలను తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభ సభకు ఫిలిం సొసైటీ ఛైర్మన్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షత వహించారు. మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ బాలల చిత్రాల దర్శకుడు, నట శిక్షకుడు చిత్త రంజన, వర్ధమాన నటుడు ప్రేమకమల్, మరో బాలనటుడు భానుప్రకాష్, సినీ దర్శకుడు ఎ.సురేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కఠారి హరీష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, నీలాంబ్రం, మురళి, పవన్‌కుమార్, శ్రీదేవి, ఫిలిం సొసైటీ ప్రధాన కార్యదర్శి బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి: జేసీ



విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతీ అధికారి ఇతర శాఖల అధికారుల సహకారంతో కలసి పని చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన కాన్ఫరెన్స్ హాల్లో ప్రతీ సోమవారం నిర్వహించే (స్పందన) ప్రజా సమస్యల పరిష్కార కార్యమాన్ని నిర్వహించారు. సుమారు 131 మంది ప్రజలు తమ సమస్యలను వినతులను జిల్లా జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. జిల్లా నలు మూలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు స్పందన కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యలను విన్న జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజా ఫిర్యాదులను స్వీకరించి సంభందిత అధికారులకు వాటిని అందజేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సంఘాలు, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. గడచిన వారంలో అధికంగా ప్రజల నుంచి ఫిర్యాదుల వివరాలను జిల్లా అధికారులకు వెల్లడించారు. ఈ వారంలో అధికంగా ప్రజలు చేసిన ఫిర్యాదులను వివరించి పరిష్కార మార్గం చూపాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వినాయకంలు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

పొన్నూరు పురపాలక సంఘము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
ఆర్.సి.నెం.292/2022/ఇ1 తేది : 14-11-2022
పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమములో భాగంగా అభివృద్ధి పనులు చేయుటకు (4 వర్కులు) అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు దాఖలుకు ఆహ్వానించడమైనది. 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది.14-11-2022, సమయము సా॥4.00ల నుండి, 2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్‌నకు చివరి సమయము 29-11-2022, సా॥4.00ల వరకు మరియు 3. టెండర్లు ఓపెనింగ్ తేది. 29-11-2022, సమయము సా॥ 4.30ని॥లకు
మిగతా వివరములకు www.tender.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
సం/- కమిషనరు
పొన్నూరు పురపాలక సంఘం

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం: డొక్కా

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాదరావు అన్నారు. సోమవారం ఫిరంగిపురం మండలంలోని అమీనాబాదు, వేములూరిపాడు గ్రామాల ప్రజలకు సంబంధించిన జగనన్న ఇళ్ల నిర్మాణాలను అమీనాబాదు రోడ్‌లో మండల వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎంపీపీ షేక్.షహెలా నర్గీస్, జడ్పీటీసి దాసరి కత్రేణమ్మ, వైకాపా నాయకులు బాపూజీరెడ్డి, సయ్యద్ హబీబుల్లా, షేక్.సలీమ్, దాసరి సురేష్, సర్పంచ్‌లు ఆనంద్, మస్తాన్ వలి, ఎంపిటిసి గాంధి బుడే, అమర్లపూడి రత్నం, మునగపాడు సుభానీ, చిన్న సుభానీ తదితర నాయకులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో కార్తీక దీపోత్సవాలు

విశాలాంధ్ర-భట్టిప్రోలు: కార్తీకమాసం పురస్కరించుకుని సోమవారం మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే దేవాలయాలకు భక్తులు చేరుకుని కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శించుకున్నారు. మండలంలోని పెదపులివర్రులోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రాజరాజనరేంద్ర స్వామి ఆలయంలో కార్తీక మాసం 20వ రోజు పంచామృతాలతో అభిషేకాలు, దివ్య నిజరూప దర్శనం అనంతరం వివిద రకాల సుగంద పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులు దర్శించుకున్నారు. నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రథం సెంటర్‌లో గల శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, బాలా త్రిపుర సుందరి సమేత హేమ విఠలేశ్వరస్వామి దేవస్థానం, విఠలేశ్వరస్వామి దేవస్థానం, మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారం రాత్రి కార్తీక దీపోత్సవాలను నిర్వహించారు.

చిత్రలేఖనంలో బంగారు పతకాలు

విశాలాంధ్ర-వినుకొండ: ఈనెల 6వ తేదీన విశాఖపట్నంలోని చోడవరం చిత్రకళా పరిషత్ జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో వినుకొండకు చెందిన విద్యార్థులకు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు లభించాయి. ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిన్ వద్ద శిక్షణ పొందుతున్న వీరికి జాతీయ స్థాయిలో అవార్డులు లభించడంపై పట్టణానికి చెందిన అనేకమంది రాజకీయ ప్రముఖులు, కళాకారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, కవులు, రచయితలు వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని అభిలషించారు.

తుది దశకు ఘాట్ రోడ్ నిర్మాణ పనులు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ కొండపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి నిర్మిస్తున్న ఘాట్ రోడ్ నిర్మాణ పనులు వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కృషితో తుది దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సోమవారం ట్రయిల్ రన్ వేసిన వినుకొండ ఆర్టీసీ బస్సు సునాయసంగా కొండ పైకి చేరుకుంది. తొలుత ఘాట్ రోడ్ నిర్మాణం సులభం అవుతుందని భావించామని వినుకొండ కొండ రాతి కొండ కావడంతో నిర్మాణ పనులు కొంత ఆలస్యమైనట్లు చెప్పారు. త్వరలోనే ఘాట్ రోడ్ మార్గాన్ని పూర్తిగా అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు.

ఫౌండేషన్ల సేవలు అభినందనీయం: డీఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు: విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలని, వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించాలని విశ్వసంపద వెల్ఫేర్ ఫౌండేషన్, స్పార్క్ ఫౌండేషన్‌లు ఎంచుకున్న మార్గం అభినందనీయమని డీఎస్పీ సీతారామయ్య అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విశ్వసంపద వెల్ఫేర్ ఫౌండేషన్, స్పార్క్ ఫౌండేషన్ అధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో క్విజ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరుద్ర అధ్యక్షత వహించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఇటు వంటి కార్యక్రమాలు దోహదపడతాయని డీఎస్పీ సీతారామయ్య అన్నారు. విశ్వసం పద వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బీవీ చంద్రశేఖర రావు మాట్లాడుతూ యోగా, మెడిటేషన్, పిల్లలకు, పెద్దలకు మోటివేషన్ క్లాసులు అందిస్తున్నామని, www.vishwasampada.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రార్ చేసుకోవచ్చని చెప్పారు. ఇప్టా జాతీయ కార్యదర్శి గని తన మాట, పాటతో విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. స్పార్క్ సెక్రటరీ పి.శ్రీనివాస్ 10 రౌండ్‌ల క్విజ్‌ను నిర్వహించారు. స్పార్క్ ఫౌండర్ మాధవ రావు పోటీలో విజేతలను ప్రకటించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

నిర్లక్ష్యం ఉంటే వేటు తప్పదు: కలెక్టర్

విశాలాంధ్ర-బాపట్ల: గృహ నిర్మాణాల లక్ష్యంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. చుండూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం గృహ నిర్మాణాల పురోగతిపై చుండూరు, అమృతలూరు మండలాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వం జగనన్న కాలనీలు నిర్మించడానికి చర్యలు తీకున్నామన్నారు. గృహ నిర్మాణాల పనులు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్, పంచాయతీ రాజ్ ఎస్.ఇ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జెన్నెమ్మ, చుండూరు తహసీల్దార్ కనకదుర్గ, ఎంపీడీఓ సుగుణమ్మ, అమర్తులూరు తహసీల్దార్ మెహర్, ఎంపీడీఓ సుభాని తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు: జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఏ.సి మీటింగ్ హాల్ నందు మంగళవారం ఉదయం 10.30 గంటల నుండి జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ సిఇఓ శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, అధికారులు పాల్గొని ప్రజా సమస్యలపై చర్చిస్తారని పేర్కొన్నారు.

దళారులను నమ్మ వద్దంటూ దండోరా

విశాలాంధ్ర-కారెంపూడి: ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాటలు నమ్మవదంటూ ఒప్పిచర్ల గ్రామ కార్యదర్శి కసిన్యా నాయక్ సోమవారం దండోరా వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈబీసీ పథకం ఇప్పిస్తామని రూ 5 వేలు వసూలు చేస్తున్నారన్న విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-రెంటచింతల: రాష్ట్రంలోనే అతి పురాతన శైవక్షేత్రంగా పేరుపొందిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాసం మూడో సోమవారం పురస్కరించు కుని వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు గొట్టం చిన బ్రహ్మారెడ్డి గర్భగుడికి రూ.45 వేలతో తయారు చేయించిన తలుపులను పీవీఆర్ చేతులమీదుగా దేవస్థానం ఈఓ గాదె రామిరెడ్డికి అందజేశారు. వేలాది మంది భక్తులకు వివిధ స్వామి మాలలు స్వీకరించిన మాలదారులకు అన్నదానం కార్యక్రమాన్ని పీవీఆర్ ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, ఎంపీపీ దానం చౌడేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, దుర్గ, మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, దేవస్థానం చైర్మన్ వేముల పిచ్చయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్(సూట్స్ కేర్ నెట్ వర్క్) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్‌లో మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఉమాశంకర్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధికి సంబంధించి ముఖ్యంగా మూడు నియమాలు పాటించాలన్నారు. ఆహారపు నియమాలు, రోజు తగిన వ్యాయామం, క్రమం తప్పకుండా షుగర్ చెక్ చేసుకు ంటూ ప్రతి మూడు నెలలకొకసారి హెచ్‌బీఏ-1సీ చేయించుకోవాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అందించడం కోసం సూట్స్ కేర్ నెట్ వర్క్ ఇంటెన్సీవ్ డయాబెటిక్ కేర్(ఐడీసీ) ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా మీ ఇంటి వద్దకు వచ్చి బ్లడ్ శాంపిల్స్ తీసుకోవడం... అలాగే ప్రతి నెల క్రమం తప్పకుండా రక్తపరీక్ష, యూరిన్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ఉచిత డైటీషియన్ కౌన్సెలింగ్ ఇవ్వటం వలన విలువైన సమయం, డబ్బులు ఆదా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ ట్రాక్ అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ శివశంకర్, చల్లా అంజిరెడ్డి, భానుప్రకాష్, తులసి హాస్పిటల్ మేనేజర్ మహబూబ్ బాషా, ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

జూటు కోతలు ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన జూటు పంట చేతికొచ్చింది. మండలంలో 360 ఎకరాలలో రైతులు జూటు పంటను సాగు చేస్తున్నారు. ఐదు నెలల అనంతరం పంట చేతికొచ్చింది. జూటు కోతలు ప్రారంభమయ్యాయి. కోతలకు ఎకరాకు రూ.3 వేలు, అలాగే కల్లానికి ఎకరాకు రూ.3 వేలు రైతులు చెల్లిస్తున్నారు. ఎకరాకు 6 నుంచి 7 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: వినుకొండ పరిధిలోని మార్కాపురం రోడ్డు నందు వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శ్రీ సత్య శివ మణికంఠ నర్సరీ యజమాని తూమాటి ఆంజనేయులు నిర్వహించిన హరిహర కోలాటం బృందం వారిచే నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా కోలాట భజన బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలలో దైవభక్తి పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ ధర్మకర్త గుడివాడ చిన్న గురునాథం, అన్నదాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా జంగాల

విశాలాంధ్ర-మాచర్ల: ఏపీ బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా జంగాల సైదారావు నియమితులయ్యారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ ఓబీసీ స్వామి చేతుల మీదుగా సోమవారం ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. సంఘం బలోపేతానికి పాటు పడతానన్నారు.

పుస్తక పఠనానికి ఏది సాటిరాదు

విశాలాంధ్ర-గుంటూరు: పుస్తక పఠనానికి ఏది సాటి రాదని, గంథాలయంలోని పుస్తకాలు చదవడం వలన విద్యార్థినీ, విద్యార్థులు విజ్ఞానం పెంచుకోవచ్చని, మనస్సుకు ఎంతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి తెలియజేసారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు స్థానిక అరండల్ పేట లోని జిల్లా కేంద్ర గ్రంథాలయములో సోమవారం ఉదయం వైభవంగా ప్రారంభమైనాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ తొలుత జాతీయ జెండా ఎగురవేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కంప్యూటర్లు, ట్యాబులు, అంతర్జాలంతో పాటు గ్రంథాలయములోని పుస్తకాలను కూడా చదివి ఎంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు ఉద్బోధించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా మనో వికాసాన్ని పొంది తమలోని సృజనాత్మకతను వేలికితీయవచ్చునని తెలియజేసారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాస రెడ్డి, సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్ ప్రిన్సిపల్ జి. మరియ రాణి, మిర్చి యార్డు డైరెక్టర్ దర్శనపు జయ కుమారి, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథపాలకురాలు కే.ఝాన్సీ లక్ష్మీ, సీనియర్ సహాయకులు యం. సీతారామయ్య, గ్రంథపాలకులు చిన్నప రెడ్డి, నాగిరెడ్డి, దుర్గా రెడ్డి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోండి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం 'నవోదయం' కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు విద్యా, ఉపాధి, ఉద్యోగ, వ్యాపారం, యువ సాధికారిత కార్యక్రమాలపై అవకాశం కల్పించే కార్యక్రమం నిర్వహించారు. సుమారు 851 మంది 'నవోదయం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను పల్నాడు జిల్లా ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సూచించారు. సోమవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 'నవోదయం' రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ కంపెనీ ప్రతినిధులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి, రుణాలు, వ్యాపారం కోసం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు జిల్లా అధికారి సంజీవరావు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సహకారంతో పెద్ద ఎత్తున 'నవోదయం' కార్య క్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని జిల్లా నవోదయం అధికారి తెలిపారు.

చంపుతానని బెదిరిస్తున్నాడంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర-తాడికొండ: తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను చంపుతానని బెదిరిస్తున్నాడంటూ తాడికొండకు చెందిన కొండ కోటేశ్వరరావు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై వి.నరసింహ తెలిపిన వివరాలు ప్రకారం తాడికొండకు చెందిన కొండ కోటేశ్వరరావుకు అదే గ్రామానికి చెందిన దూళిపాళ్ల లక్ష్మికి 26 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు. వివాహాలు కూడా జరిగాయి. కోటేశ్వరరావుకు ఐదు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి. ఇదే అదునుగా చూసుకొని లక్ష్మి తాడికొండకు చెందిన ధూళిపాళ్ల కిషోర్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. విషయం తెలుసుకున్న కోటేశ్వరరావు మందలించాడు. దీంతో కిశోర్ దాడి చేశారు. కోటేశ్వరరావు అదే రోజు రాత్రి స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. విచారణ అనంతరం నిందితుడు ధూళిపాళ్ల కిషోర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమవారం తెలిపారు.

వెనుబడిన వారికి చేయూతనిద్దాం

విశాలాంధ్ర-రెంటచింతల: మంచి ఉన్నత స్థాయిలో ఉన్నవారంతా కలిసి రెడ్డి సమాజక వర్గంలోని వెనుకబడిన వారికి చేయుతనందించి వారి అభ్యున్నతికి కృషి చేసి మన దాతృత్వాన్ని చాటుదామని వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నత్రశాల వద్ద వేంచేసిన శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి సన్నిధిలోని శ్రీ కుంటి మల్లారెడ్డి అఖిల భారత రెడ్ల అన్నదాన సత్రంలో నిర్వహించిన రెడ్ల కార్తీక వనభోజన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

రీ సర్వే పరిశీలన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న పొలాల రీ సర్వే కార్యక్రమమును సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. పొలాల్లో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. పొలాల రీ సర్వేను పారదర్శకంగా జరపాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే పూర్తి అయిన తర్వాత రైతులకు వారి అనుమతితో భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ జె.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ జి.భాగ్యలక్ష్మి, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: ప్రత్తిపాడు శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా సోమవారం గ్రంథాలయాధికారి బి.అరుణ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. గ్రామ ఉప్పసర్పంచ్ బాపతు వెంకటేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమలాలు వేసి నెహ్రూ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. బాలలంటే అమితంగా ఇష్ట పడతారు కనుకనే వారిని చాచా నెహ్రూ అంటారని వారి జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయంలో 'అందరి ఆనందం' సేవా కార్యక్రమంలో భాగంగా సోమేపల్లి వీరాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్స్, బిస్కెట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయి, వార్డ్ మెంబర్ వెంకటేశ్వర్లు, పాఠకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని కూలీలకు రూ.257 వచ్చే విదముగా పనులు కల్పించాలని ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్య అన్నారు. మండలంలోని వైకల్లు, గుంటుపాలెం గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ గ్రామసభను శనివారం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను వైకల్లు పంచాయతీలో 17, గుంటుపాలెం పంచాయితీలో 21 అభివృద్ధి పనులను గుర్తించామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని కూలీలకు వంద పనిదినాలు కల్పించాలని కోరారు. ఉపాది కూలీలకు పుష్కలంగా పనులను గుర్తించడం జరిగిందని అన్నారు. గ్రామసభలో ప్రజల సమక్షంలో చర్చించిన పనులపై పూర్తిస్థాయి నివేదికను తయారుచేసి ప్రభుత్వ అనుమతి కోసం పంపనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, టీఏ సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

పౌర సమాజం అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : పౌర సమాజాన్ని నిర్వీర్యం చేసే ఎత్తుగడలు, వ్యూహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అవగాహన సంస్థ సభ్యుల సమావేశం విజ్ఞప్తి చేసింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలు, వ్యూహాలు శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న విషయాన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని చెప్పింది. స్థానిక అరండల్ పేటలోని అవగాహన కార్యాలయంలో 'నేటి పరిస్థితుల్లో పౌర సమాజం బాధ్యత' అనే అంశంపై పాల్గొన్న సంస్థ సభ్యులు అభిప్రాయాలను తెలియజేశారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రశ్నించే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వాలు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వం చెబుతున్నదే అభివృద్ధి, కాదని దిక్కరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సిందేనన్న తీరులో పాలకులు ఉన్నారని అన్నారు. ప్రజలను కులం, మతం, ప్రాంతం అనే రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారని అబద్ధాలు, అబూత కల్పనలు, అవాస్తవాలు, అశ్లీలత, అహింస, కల్పితవార్తలతో సమాజంలో చీలికలు తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎ.హరి, విద్యావేత్త ఆర్.వి సింగరయ్య, అధ్యాపకులు కె.జయ కుమార్, వెంకటరత్నం చంద్రయ్యలు ప్రసంగించారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక బొడ్రాయిసెంటర్లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(న్యూ)లో సోమవారం స్పీక్ అండ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వారు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకలు నిర్వహించారు. నెహ్రూ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. అనంతరం స్పీక్ అండ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కలములు, జామింటరీ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్, స్పీక్ అండ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు కె.నాగేశ్వరరెడ్డి, జె.రామయ్య, పల్నాడు జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం.ఉమామహేశ్వరరెడ్డి, గ్రామపెద్దలు గెల్లి కృష్ణారెడ్డి, పడాల వీరారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతో విజ్ఞానం

విశాలాంధ్ర-తాడికొండ: విద్యతో విజ్ఞానం సంధిస్తుందని తాడికొండ సర్పంచ్ తోకల సరోజిని నరసింహారావు తెలిపారు. తాడికొండ శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభమయ్యాయి. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. నెహ్రూకు బాలల అంటే అమితమైన ప్రేమ అన్నారు. నెహ్రు బాటలో బాలలు పయనించవలసిన అవసరం ఉందన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

విశాలాంధ్ర-తెనాలి: భారత దేశానికి ప్రధానిగా 17 సంవత్సరాలు పని చేసిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ముందు చూపుతో అనుసరించిన విధానాలు అనుసరణీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.సత్యసాగర్ అన్నారు. సోమవారం చాచా నెహ్రూ 133వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేటలోని పెన్షనర్ల కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆయన లౌకిక సామ్యవాదని, పంచశీల, అలీన విధానం ప్రపంచ దేశాలలో దేశ ప్రతిష్ట ఇనుమడింప చేసిందని, అలాగే ఆహార ధాన్యాల ఉత్పత్తిని శాస్త్రవేత్త స్వామినాధన్‌తో హరిత విప్లవం, కురియన్ సాకారంతో పాల వెల్లువలతో దేశానికి సముపార్జించాడని కీర్తించారు.

చీరల చోరీ కేసులో మహిళల అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: చీరలు దొంగతనం చేస్తూ పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ఇద్దరు మహిళలను మంగళగిరి పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. మహిళా నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ బి.అంకమ్మరావు మాట్లాడుతూ ఈ ఏడాది మే నెలలో పాత బస్టాండ్ ఎదురుగా చిన పంజా వీధిలో గల వనిత కలెక్షన్స్ అనే వస్త్ర దుకాణంలోకి గుర్తుతెలియని ఐదుగురు మహిళలు వచ్చి రూ.30 వేలు విలువచేసే చీరలను ఎత్తుకుపోయినట్లు దుకాణ యజమాని అన్నం వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జె.రాంబాబు నేతృత్వంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా రత్నాల చెరువు అండర్ పాస్ వద్ద చీరాలకు చెందిన మొగిలి సంధ్య, అంగడి కామేశ్వరిలను ఎస్సై మహేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.12 వేలు విలువ చేసే వస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో మిగిలిన ముగ్గురు నిందితులను కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. కేసు ఛేదించిన ఎస్సై మహేంద్ర, సిబ్బందిని డీఎస్పీ రాంబాబు అభినందించారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర-గుంటూరు: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ వేమూరి నాగ శంకర్ స్థానిక ఏటుకూరు గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 150 మంది విద్యార్థులకు భోజన ప్లేట్లను అందజేసే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. వాసవి బిజినెస్ గ్రూప్ వనిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్లేట్లు అందజేశారు. వీబీజీ ఫౌండేషన్ వ్యవస్థాప కులు గ్రంధి ధనలక్ష్మి, కోశాధికారి త్రిపురమల్లు వాణి నిర్మల, కళ్యాణి, సత్యవతి, కార్యదర్శి నాగ సుజాత తదితరులు పాల్గొన్నారు.

మోటార్లు దొంగతనం కేసులో నలుగురి అరెస్టు

విశాలాంధ్ర-బాపట్ల: బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల పట్టణం, మండలం, కర్లపాలెం, చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నీటి మోటార్లు దొంగతనాలకు పాల్పడుతున్న అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10 మోటర్లు, ట్యాప్, నాబ్‌లు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ బాపట్ల రూరల్ పరిధిలోని సూర్యలంక వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వెంకటప్రసాద్, చందోలు వద్ద అనుమనాస్పదంగా ఉన్న షేక్ సలీం,నంబూరి ప్రవీణ్,షేక్ నాగూర్, షేక్ మస్తాన్ వలీ పారిపోయేందుకు యత్నించారన్నారు. దీంతో వీరిని ఎస్సైలు తమ సిబ్బందితో పట్టుకుని విచారించగా నేరం అంగీకరించారని వారి వద్ద నుంచి రూ.72 వేల విలువల గల సామాగ్రిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కేసు చేధనలో రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రతిభ చూపిన ఎస్సైలను డీఎస్పీ అభినందించారు.

18న ఖాజీపాలెంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు ఖాజీపాలెం కెవిఆర్, కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాల నందు ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలయజేశారు.మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగులు ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని అనేక కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగాలను పొందాలని సర్పంచ్ కోరారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బాపట్ల : అమృతలూరు మండలం బోడపాడు గ్రామంలో ప్రాథమిక పాఠ శాల ఉపాధ్యాయుడు జి.శ్రీనివాసరావును గ్రామ మాజీ సర్పంచ్ గేరా ప్రతాప్ తన భార్యకు ఆయా ఉద్యోగం ఇవ్వలేదని గ్రామానికి చెందిన కనగాల వంశీ చేత దాడి దుర్భషలాడి దాడి చేయించాడని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినప్పటికి ఎస్సై ఎటువంటి చర్యలు తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని విన్నవించారు. దీంతో ఎస్పీ వకుల్‌జిందాల్ ఫోన్‌లో ఎస్సైని నిందితులను విచారించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ఎస్టీయూ నాయకులు బడుగు శ్రీను. నాగరాజు, మహ్మద్ షాజాద్, బాలకృష్ణ వెంకటేశ్వరరావు అడుసుమిల్లి శ్రీను, జి శ్రీను, ఎఫ్‌టీఫ్ నాయకులు సంపత్ బాబు, వెంకటరెడ్డి, భూపతి విజయానంద్ ఉన్నారు.

ఫిర్యాదుదారులు పదే పదే పోలీస్‌స్టేషన్‌కు రాకూడదు

విశాలాంధ్ర-బాపట్ల: సమస్యలు పరిష్కరించాలంటూ పిర్యాదుదారులు పదే పదే పోలీస్ స్టేషన్‌కు రాకుండా పోలీస్ సిబ్బంది పిర్యాదుదారుల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలంటూ 45 మంది పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి పదేపదే పోలీసు స్టేషన్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండకూడదని పోలీస్ అధికారులే స్వయంగా బాదితుల వద్దకు వెళ్ళి ప్రదేశంలో విచారించి సకాలంలో చట్టపరిధిలో పిర్యాదుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరి స్తామని ఎస్పీ తెలిపారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సీఐ వి.మాలకొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు లైఫ్‌జాకెట్స్ అందజేత

విశాలాంధ్ర-బాపట్ల: బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలు ఆచరించే భక్తులకు, విధులు నిర్వహించే పోలీసులకు ఎటువంటి అపాయాలు తలెత్తకుండా భద్రత దృష్ట్యా పిట్లవానిపాలెం మండలం అలకాపురంకు చెందిన అచ్యుత రామరాజు రూ.25 వేల విలువచేసే 250 లైఫ్ జాకెట్‌లను డీఎస్పీ శ్రీనివాసరావుకు అందజేశారు. ప్రమాదాల నివారణకు దాతలు సహకరించటం శుభపరిణామమని డీఎస్పీ దాతలను దృశాలువాలతో అభినందించారు. రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సైలు వెంకటప్రసాద్, రాజశేఖర్ ఉన్నారు.

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P. 23/21 in O.S. 57/19

Between :
చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి - D.H.R
Vs
మంతా సుబ్బమ్మ వగైరా - J.D.R

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది : 01-12-2022న ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారు వేలం వేయుదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఐటమ్ నెం.1 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియా 15వ బ్లాక్, డోర్ నెం. 15-1-392 ఏరియా, డి.నెం. 381/3బి2 రులో 873.90 చ॥గ॥ల ఖాళీస్థలముకు హద్దులు.
తూర్పు : బత్తుల కొండలు స్థలం - 21 1/4 అ॥లు, దక్షిణం : అరుమళ్ల జాన్ స్థలం -40 1/4 అ॥లు, పడమర : రోడ్డు - 21 1/4 అ॥లు, ఉత్తరం : పులగం సత్యనారాయణరెడ్డి స్థలం-42 అ॥లు
D.H.R విలువ : రూ 70,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 2 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం. 425/ఏ, డి.నెం. 425/బి, ప్లాట్ నెం. 553 నెంబరు గల 200 చ॥గ॥లు లేక 167 చ॥మీ॥ల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు: 33 అ॥ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 942 ఖాళీస్థలం, పడమర : ప్లాట్ నెం. 552 ఖాళీ స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం. 554 ఖాళీస్థలం
D.H.R విలువ : రూ 60,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 3 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం.425/ఏ, డి.నెం. 425/బి, ప్లాట్ నెం. 552 నెంబరు గల 200 చ॥గ॥లు లేక 167.2 చ॥మీ॥ల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు : ప్లాట్ నెం. 553 ఖాళీస్థలం, దక్షిణం : ప్లాట్ నెం. 943 ఖాళీస్థలం, పడమర : 33 అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 551 ఖాళీస్థలం
D.H.R విలువ : రూ 60,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 4 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియాలో చేరిన మాచర్ల డి.నెం. 388/5బి1 రులో డోర్ నెం. 15-1-429 ఏరియాలో 334.48 చ॥గ॥లు లేక 275.6 చ॥మీ॥ల ఖాళీ స్థలముకు హద్దులు.
తూర్పు : గుడిపూడి నరసమ్మ వగైరాల ఇళ్లు - 66 అ॥లు, దక్షిణం : బజార్, పడమర : కలివెల మోహన దాసు లోగిలి - 62 అ॥లు, ఉత్తరం : షేక్ హుస్సేన్ లోగిలి - 46 అ॥లు
D.H.R విలువ : రూ 1,80,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 5 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం.405, డి.నెం. 406, ప్లాట్ నెం. 59 & ప్లాట్ నెం. 60 నెంబరు గల 3240 చ॥అ॥లు లేక 360 చ॥గ॥లు లేక 303.12 చ॥మీ॥లు గల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు : 33 అ॥ల వెడల్పు గల రోడ్డు - 72 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 61 ఖాళీస్థలం - 45 అ॥లు, పడమర : ప్లాట్ నెం. 63, ప్లాట్ నెం. 64 ఖాళీస్థలం - 72 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.58 ఖాళీస్థలం - 45 అ॥లు
D.H.R విలువ : రూ 1,00,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 6 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియాలో చేరిన మాచర్ల 15వ బ్లాక్ డి.నెం. 381/3బి2 రులో డోర్ నెం. 15-1-392 ప్రాంతంలో 1183.53 చ॥అ॥లు లేక 131.5 చ॥గ॥లు లేక 111.11 చ॥మీ॥ల ఖాళీస్థలముకు హద్దులు.
తూర్పు : బత్తుల ఏడుకొండలు స్థలం- 29 3/4 అ॥లు, దక్షిణం : పాముల గోపయ్య స్థలం- 38 అ॥లు, పడమర : బజార్-30 3/4 అ॥లు, ఉత్తరం : నేరెళ్ల సుబ్రమణ్యం స్థలం - 40 1/2 అ॥లు
D.H.R విలువ : రూ 1,00,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-
వేలం తేదీ : 01-12-2022
ఫర్‌దర్ హియరింగ్ : 08-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణరెడ్డి
D.H.R తరపు న్యాయవాది, మాచర్ల

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P. 22/21 in O.S. 56/19

Between :
వల్లపురెడ్డి శాయమ్మ - D.H.R
Vs
మంతా సుబ్బమ్మ వగైరా - J.D.R

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది : 01-12-2022న ఉదయం గం॥ 10.30 ని॥ లకు శ్రీ కోర్టు వారు వేలం వేయుదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఐటమ్ నెం.1 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియా 15వ బ్లాక్, డోర్ నెం. 15-1-392 ఏరియా, డి.నెం. 381/3బి2 రులో 873.90 చ॥గ॥ల ఖాళీస్థలముకు హద్దులు.
తూర్పు : బత్తుల కొండలు స్థలం - 21 1/4 అ॥లు, దక్షిణం : అరుమళ్ల జాన్ స్థలం -40 1/4 అ॥లు, , పడమర : రోడ్డు - 21 1/4 అ॥లు, ఉత్తరం : పులగం సత్యనారాయణరెడ్డి స్థలం - 42 అ॥లు
D.H.R విలువ : రూ 70,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 2 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ వంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం.425/ఏ, డి.నెం. 425/బి, ప్లాట్ నెం. 553 నెంబరు గల 200 చ॥గ॥లు లేక 167 చ॥మీ॥ల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు: 33 అ॥ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 942 ఖాళీస్థలం, పడమర : ప్లాట్ నెం. 552 ఖాళీస్థలం, ఉత్తరం : ప్లాట్ నెం. 554 ఖాళీస్థలం
D.H.R విలువ : రూ 60,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 3 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ వంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం.425/ఏ, డి.నెం. 425/బి, ప్లాట్ నెం. 552 నెంబరు గల 200 చ॥గ॥లు లేక 167.2 చ॥మీ॥ల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు: ప్లాట్ నెం. 553 ఖాళీస్థలం, దక్షిణం : ప్లాట్ నెం. 943 ఖాళీస్థలం, పడమర : 33 అ॥ల రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 551 ఖాళీస్థలం
D.H.R విలువ : రూ 60,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 4 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియాలో చేరిన మాచర్ల డి.నెం. 388/5బి1 రులో డోర్ నెం. 15-1-429 ఏరియాలో 334.48 చ॥గ॥లు లేక 275.6 చ॥మీ॥ల ఖాళీస్థలముకు హద్దులు.
తూర్పు : గుడిపూడి నరసమ్మ వగైరాల ఇళ్లు - 66 అ॥లు, దక్షిణం : బజార్, పడమర : కలివెల మోహనదాసు లోగిలి - 62 అ॥లు, ఉత్తరం : షేక్ హుస్సేన్ లోగిలి - 46 అ॥లు
D.H.R విలువ : రూ 1,80,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 5 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మండలం, రాయవరం గ్రామ వంచాయితీ ఏరియాలో చేరిన రాయవరం గ్రామం డి.నెం.405, డి.నెం. 406, ప్లాట్ నెం. 59 & ప్లాట్ నెం. 60 నెంబరు గల 3240 చ॥అ॥లు లేక 360 చ॥గ॥లు లేక 303.12 చ॥మీ॥లు గల ఖాళీస్థలానికి హద్దులు.
తూర్పు: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు - 72 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 61 ఖాళీస్థలం - 45 అ॥లు, పడమర: ప్లాట్ నెం. 63, ప్లాట్ నెం. 64 ఖాళీస్థలం - 72 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.58 ఖాళీస్థలం - 45 అ॥లు
D.H.R విలువ : రూ 1,00,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-

ఐటమ్ నెం. 6 : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా, మాచర్ల మున్సిపాలిటీ ఏరియాలో చేరిన మాచర్ల 15వ బ్లాక్ డి.నెం. 381/3బి2 రులో డోర్ నెం. 15-1-392 ప్రాంతంలో 1183.53 చ॥అ॥లు లేక 131.5 చ॥గ॥లు లేక 111.11 చ॥మీ॥ల ఖాళీస్థలముకు హద్దులు.
తూర్పు : బత్తుల ఏడుకొండలు స్థలం - 29 3/4 అ॥లు, దక్షిణం : పాముల గోపయ్య స్థలం - 38 అ॥లు, పడమర : బజార్ - 30 3/4 అ॥లు, ఉత్తరం : నేరెళ్ల సుబ్రమణ్యం స్థలం - 40 1/2 అ॥లు
D.H.R విలువ : రూ 1,00,000/-
అమీనా విలువ : రూ 3,00,000/-
వేలం తేదీ : 01-12-2022
ఫర్‌దర్ హియరింగ్ : 08-12-2022
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గట్ల సత్యనారాయణరెడ్డి
D.H.R తరపు న్యాయవాది , మాచర్ల

CHANGE OF NAME
I, **PERISETTY BRAMARA SIRISHA** (Old Name), W/o. **PERISETTY SRINIVASA RAO** R/o. D.No.27-9-4, Kanna Vari Thota 2nd Lane, Alankar Thiyetar, Guntur, Guntur District - 522004, A.P. Have changed my name to **PERISETTY SIRISHA** (New Name). Hereafter my name is known as **PERISETTY SIRISHA.**

CHANGE OF NAME
I, **No.14921515A,** Rank:Ex-Hav, Tadiboyina Koteswararao S/o. **T. NAGESWARARAO,** R/o. D.No.9/38/2, Yarrabalem, Gandhi Bomma Center, Mangalagiri, Guntur District, A.P - 522503., have changed my daughter's name from **T JYOTHIKA** to **TADIBOYINA JYOTHIKA** vide affidavit dated 14-11-2022 before the Notary at Guntur.

CHANGE OF NAME
I, **DASARI ARUNA KUMARI** (Old Name), W/o. **DASARI DHARMA RAO** R/o. Flat No.202, MP Residency, JKC College Road, JKC Nagar, Guntur - 522006, Guntur District, A.P. Have changed my name to **PASAM ARUNA KUMARI** (New Name). Hereafter my name is known as **PASAM ARUNA KUMARI.**

CHANGE OF NAME
I, **MUPALLA VENKATA SUJATA** (Old Name), W/o. (Late) **MUPPALLA SESHAGIRI RAO** R/o. D.No.5-82, Vatticherukuru Village and Mandal, Guntur District - 522212, A.P. Have changed my name to **MUPPALLA VENKATA SUJATHA** (New Name). Hereafter my name is known as **MUPPALLA VENKATA SUJATHA.**

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది. గుంటూరు జిల్లా కొల్లిపర మండలం తూములూరు గ్రామం **కొల్లిపర శేఖర్ వర ప్రసాదరావు, తండ్రి, మోహనరావు సర్వే నంబర్ 39-బి1బి, 39-బి2 మరియు 39-బి12లోని 30** సెంట్ల స్థలంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) రిటైల్ అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది. స్థలం యొక్క హద్దులు- **తూర్పు:** గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర:** గ్రామపంచాయతీ రోడ్డు, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** ఆర్&బి రోడ్డు. పైన పేర్కొన్న ఆస్తిపై ఎవరికైనా ఏవిధంగానైనా హక్కును కలిగియున్నట్లయితే వారి వాదనకు మద్దతుగా సంబంధిత అవసరమైన టైటిల్ పత్రాలతో పాటు కింద పేర్కొన్న చిరునామాలో దిగువ సంతకందారుకు తెలియజేయవచ్చు.

సంప్రదించుట కొరకు
టెరిటరీ మేనేజర్ (రిటైల్), విజయవాడ, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, కొండపల్లి డిపో(టాప్), పినపాక విలేజ్ అండ్ పోస్ట్, విజయవాడ - 521228, ఆంధ్రప్రదేశ్, సెల్ నెం: 9440284138

PUBLIC NOTICE

This is to inform that Bharath Petrolium Corporation Ltd(BPCL) is proposing to establish a retail outlet at survey number 39-B1B, 39-B2 and 39-B12, Thumuluru village, Kollipara Mandal, Guntur District on Kollipara Sekhar Vara Prasad Rao S/o Mohan Rao on site admeasuring 30 Cents bounded on East - Gram Panchayat Road, West - Gram Panchayat road , South - Panchayat Road, North R&B Road.

If any person of entry (organized or un organized) is having any right of claim in any manner over the said property. The same may be intimated to the undersigned at the below mentioned address along with relevant add necessary title documents to support their claim within 10 days from today.

FOR CONTACT
Territory Manager (Retail), Vijayawada, Bharat Petroleum Corporation Limited, Kondapalli Depot(Top), Pinapaka Village and Post, Vijayawada - 521228, Andhra Pradesh, Cell no. 9440284138

ఇష్టమైన రంగంలో ఉన్నత స్థితికి ఎదగాలి

విశాలాంధ్ర-గుంటూరు: బాలలు లక్ష్యం ఏర్పరచుకొని చక్కగా చదువుకొని ఇష్టమైన రంగంలో ఉన్నత స్థితికి ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థ సారథి తెలిపారు. సోమవారం రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలు, అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలు ఎప్పుడు సంతోషంగా వుండాలని, చదువుని నిర్లక్ష్యం చేయరాదన్నారు. సెల్ ఫోన్‌కు బానిస కారాదన్నారు. పెద్దలు, తల్లితండ్రుల మాట వినాలన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేసుకోరాదన్నారు. సంరక్షణ అవసరమైన బాలల పట్ల బాలల సంక్షేమ సమితి వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రులు నిర్దేశించిన మార్గదర్శకంలో పిల్లలు క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా ఉంటారన్నారు. విద్య ఒక్కటే అభివృద్ధి చెందటానికి మార్గమని పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ ఉన్నత స్థానాల్లోని వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని పిల్లలు కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణనకు న్యాయ సేవాధికార సంస్థ అవసరమైన న్యాయ సహకారాన్ని అందిస్తుందన్నారు. శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. యోగాలో పతకాలు సాధించిన విశ్వనాథరెడ్డిని, మాథ్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మీని ఘనంగా సన్మానించారు. బాలల దినోత్సవం సంధర్భంగా విధ్యార్ధులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. క్రాఫ్, (చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫోరం) చైల్డ్ లైన్ బాలల హక్కులపై రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ మనోరంజని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ప్రమీల రాణి, గుడ్ షఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ డియాన్, బచపన్ బచావో అందోళన్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ తిరుపతి రావు, క్రాఫ్ పీడీ పి ఫ్రాన్సిస్ తంబి, బాలల పరిరక్షణ అధికారిణి దుర్గా, ఎం.ఇ.ఓ ఖుద్దూస్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేవిదంగా ఉపాధ్యాయులు వారికి విద్యా బోధన చేపట్టాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం బాలల దినోత్సవాన్ని పునస్కరించుకుని మండల కేంద్రం కొల్లూరు శ్రీసాయి వాసవి విద్యా సంస్థల్లో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఫిరంగిపురం: స్థానిక నిర్మల హృదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగ్‌లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిరంగిపురం గ్రామంలో పలు చోట్ల అంగన్ వాడీ కేంద్రాల్లో, కూలీ పనులకు వలసలు వచ్చిన కూలీల విద్యార్థి పిల్లలకు సంస్థ ద్వారా అందిజేసినట్లు సంస్థ అధ్యక్షులు ప్రసాదు చెప్పారు. సంస్థ ఉపాధ్యక్షులు రాణి, రవిచంద్, బాలజోజి, జోస్న, పసల లిల్లీ తదితరులు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రెంటచింతలలో: బాలల విద్యకు బలమైన పునాదులు వేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిన్నారులే దేశ భవిష్యత్తుకు కీలకమని విశ్వసించారని రెంటచింతల మండల ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు.

భారత తొలి ప్రధాని భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 133వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ట్రైబల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీడీఓ షేక్ గౌస్యా బేగమ్, తహశీల్థార్ కట్టికోట పుల్లారావు ముఖ్యఅతిధిలుగా పాల్గొన్నారు. .

పెదకూరపాడులో: పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా స్థానిక విజయ విద్యా విహార్ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఎంతో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖాధికారి ఏకుల ప్రసాదరావు, మండల తహశీల్దార్ క్షమారాణి, మండల డెవలప్‌మెంట్ అధికారి నరసింహారావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.

వినుకొండలో: భారతదేశ తొలి ప్రధానమంత్రి, నవభారత నిర్మాత, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా, ఆ స్ఫూర్తి ప్రధాతని స్మరించుకుంటూ... ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్‌కే నాయుడు ఆధ్వర్యంలో భారతరత్న, భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు 133వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. చాచాజీ చిత్రపటానికి పూలిమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చిరంజీవి, చంద్ర శ్రీనివాసరావు, శివ, హరికృష్ణ, చిన్న లక్ష్మయ్య పాల్గొని జయప్రదం చేశారు.

కారెంపూడి : స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్ ఐ రామాంజనేయులు,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వనపాలరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు.

భట్టిప్రోలు : భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మోడల్ గ్రామ పంచాయతీని నిర్వహించారు. దేశభక్తుల వేషధారణలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

గుంటూరు: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్ నందు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహూ చిత్ర పటానికి స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నెల రోజుల ముందుగానే బాలల దినోత్సవాన్ని సుమేధ బాలోత్సవ్-5 పేరున మొదలు పెట్టి బాల బాలికలకు గేమ్స్, స్పోర్ట్స్, లిటరరీ, కల్చరల్ మొదలగు 34 ఈవెంట్స్‌లో పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి 2037 బహుమతులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగంలో అందజేశారు.

గుంటూరు: గుంటూరు నగరంలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను పలువురు అతిథులు విద్యార్థులకు వివరించారు.

ప్రజ్ఞ పాఠశాలలో: స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో బాలల దినోత్సవం, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్ర అభివృద్ధికి పునాదులు వేసిన నెహ్రూ గుణగణాలపై వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్‌లో: గుంటూరు నగరం రామిరెడ్డి నగర్ ఏటి అగ్రహారంలోని గీతాంజలి హైస్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ తెలిపారు. తొలుత పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి డైరెక్టర్ హుస్సేన్ ప్రసంగించారు.

అప్పాపురంలో: నేటి బాలలే రేపటి పౌరులని, నేటి బాలలపైనే భారత భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత తొలి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: స్థానిక రాజీవ్ గాంధీ భవన్‌లో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలు పార్టీ జిల్లా, నగర కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, అంబటి రత్తయ్య, టి.చిన పోల్ రెడ్డి, ఆళ్ళ దాస్, మల్లెల మోషే, ఎ.సుబ్రహ్మణ్యం, బొట్ల బ్రహ్మం, బిజినేపల్లి రాము, నజ్మా, గోళ్ళ విజయ్, పరిశుద్ధ రావు, బోడపాటి శ్రీను, షేక్ రెహమాన్, జానీ, వరప్రసాద్ రావు, బాదినేడి కిషోర్, షేక్ నాగుల్ మీరా, పిల్లి శ్రీను, గోల్డ్ జానీ, షేక్ ఖాదర్ వలి, సుద్దపల్లి వసంత రావు, నూర్శెట్టి మల్లేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ: స్థానిక నరసరావుపేట రోడ్డులో గల గీతమ్స్ హైస్కూల్ నందు, కొత్తపేటలోని గీతమ్స్ బ్లూమ్స్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ యొక్క సేవలను వారి గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్‌తో కలిసి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ-గుంటూరు, శాఖా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో గల సర్దార్ కాసు వెంగళ్ రెడ్డి మెమోరియల్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను డాక్టర్ గోపిరెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను రెండు కోణాల్లో చదవాలన్నారు. ఒకటి పాఠ్యాంశాలు నేర్చుకోవడం అయితే... రెండవది జీవనశైలిని స్థితిగతులను తెలుసుకోవడం కోసం అన్నారు. గ్రంథాలయాలను డిజిటలైషన్ చేయడం ద్వారా తక్కువ సమయంలోనే ఎక్కువ సమాచారం తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న సర్దార్ కాసు వెంగళ్ రెడ్డి మెమోరియల్ గ్రంథాలయం ఆధునికరణకు రూ.21 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే లైబ్రరీలో కావాల్సిన పుస్తకాల కోసం రూ.50 వేలు తమ తరపు నుంచి ఇస్తున్నామన్నారు.

నిజాంపట్నం : గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరినాథ్ బాబు అన్నారు.సోమవారం నిజాంపట్నం శాఖ గ్రంథాలయంలో 55 వ గ్రంథాలయా వారోత్సవాలు ప్రారంభం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు.

నకరికల్లు: మండల కేంద్రమైన నకరికల్లులోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్ కుమారుడు పరస సాంబశివరావు, జెడ్పీహైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు కె.రంగాదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కారంపూడి: స్దానిక శాఖ గ్రంథాలయం నందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దివంగత మాజి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలదండలు వేసి ఘననివాళులర్పించారు. బాలల దినోత్సవాన్ని గ్రంథాలయాల్లో జరుపుకోవడం అభినందనీయమని ఎపిటిడబ్లుఆర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యండూరి శివ రామకృష్ణ అన్నారు. ప్రముఖ బాలసాహితివేత్త బి మాన్‌సింగ్ నాయక్, సూరె ఆంజనేయులు, పొలిశెట్టి రామారావు, మాచర్ల ప్రకాష్‌బాబు, కొమెర వీర్ల, ఉపాధ్యాయురాలు కె మల్లీశ్వరి పాల్గొన్నారు.

కొల్లూరు: గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు లాంటివని కొల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు అన్నారు. సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పునస్కరించుకుని కొల్లూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన ప్రారంటోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా భారత మాజీ ప్రదాని జవహర్‌లాల్ నెహ్రు చిత్రపతానికి పూలమాలలు వేచి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు కమ్మెల సాంబశివరావు, గ్రంథాలయాధికారి వై. రాంబాబు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే విలువైన భాండాగారాలని ఎంపిపి షేక్. షహెలా నర్గీస్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిరంగిపురం శాఖా గ్రంథాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంపిపి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయాధికారి పి.శిరీష వివిధ పాఠశాలలకు చెందిన 40మంది విద్యార్థినీ, విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: గ్రంథాలయాల ఆవశ్యకతను భావితరాలకు అందించేందుకు వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు మాటూరు తాండవకృష్ణమూర్తి అన్నారు. స్థానిక మాటూరు రామారావు శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, భట్టిప్రోలు జనార్ధన ప్రసాద్, ఐజయ్య, గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు : స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎస్ థామస్ పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ అధికారిని కొర్రపాటి వాణి తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం : విజ్ఞానాన్ని పెంపొందించేవి గ్రంథాలయాలని చందోలు సర్పంచ్ గౌరీదేవి విజయ కుమారి మునీర్ అన్నారు. మండలంలోని చందోలు శాఖ గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు విద్యార్థులు గ్రంథాలను ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నేటి యువత జవహర్లాల్ నెహ్రూ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కొడాలి మస్తాన్ రావు, షేక్ ఇస్మాయిల్, పాఠకులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో: బాలబాలికలు పాఠ్యాంశాలతో పాటు మనసుకు నచ్చిన పుస్తకాలను ఇష్టంగా చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రంథాలయం అధికారి గంగవరపు అర్జున్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మండలంలోని స్థానిక గ్రంథాలయంలో గ్రామస్తులు, విద్యార్థులతో కలసి సోమవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా కేవీఆర్ మోహన్ చంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, వీరాంజనేయులు తదిరతులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సోమవారం బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 133వ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఆయనకు పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, ప్రతి సంవత్సరం నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. అదే విధంగా మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయంలో జరిగిన బాలలదినోత్సవ వేడుకలలో గ్రామ మాజీ సర్పంచ్ పల్లకి అంజనారెడ్డి, శాఖా గ్రంథాలయాధికారి వజ్రాల ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సుబ్బారెడ్డి కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నూతన తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన

ఫిరంగిపురం: రాష్ట్రంలో కార్పొరేట్ విద్యకు దీటుగా నాడు-నేడు క్రింద వేల కోట్ల ఖర్చుతో పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దారని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపిపి షేక్. షహెలా నర్గీస్ అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నూతన అదనపు తరగదులు నిర్మాణానికి సోమవారం ఎంపిపి శంఖుస్దాపన చేశారు. జడ్పీహైస్కూల్ నిర్మాణానికి నాడు-నేడు క్రింద రు.84లక్షల 94వేల 836రూపాయలు మంజూరయ్యాయి. ఇందులో రు.22లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తరగదులకు ఎంపిపితోపాటు జడ్పిటీసి దాసరి కత్రేణమ్మ కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మధు సూధనరావు, ఎంపిటిసి పెద లక్ష్మణుడు, ఎఈ సువర్ణకుమార్, మునగపాడు సుభానీ, హెచ్‌యం పద్మావతి, స్కూల్ చైర్మన్ సురేష్‌బాబు పాల్గొన్నారు.